నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం, నవంబరు 30 2024 పేజీలు 8

గుంటూరు పల్నాడు


# అమరావతి రాజధాని కోసం..
# బాబు మాస్టర్ ప్లాన్..!



- ఎవరు కదల్చకుండా వ్యూహం
- పక్కా ప్రణాళికతో ముందు వెళ్తున్న ప్రభుత్వం
- పెట్టుబడులు, ఐటీ కంపెనీల ను రప్పించేందుకు యత్నం

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

ఏపీకి రాజధాని ఏది అంటే ఏమో అనేలా ఉండేది గత అయిదేళ్ల వైసీపీ ఏలుబడిలో పరిస్థితి. ఇలా ఎందుకు అంటే మూడు రాజధానులు అంటూ నాడు వైసీపీ ప్రభుత్వం చేసిన రాజకీయ విన్యాసం ఆ రేంజిలో ఉంది మరి అంటారు. ఆఖరికి రాజధాని ఏపీకి ఉందా లేదా అన్నది కూడా అర్థం కాకుండా పోయింది. నిజానికి ఎంతో చరిత్ర కలిగిన ఏపీకి రాజధాని లేకపోవడం దాని మీద కామెంట్స్ అన్నీ అయిదు కోట్ల ఏపీ జనాలను విపరీతంగా బాధించాయి. ఇది విభజన కంటే కూడా అతి పెద్ద గాయంగా మనసులను కలచివేసింది. అందుకే 2024లో వైసీపీకి దిమ్మదిరిగేలా తీర్పు ఇచ్చారు. కూటమికి చరిత్రలో నిలిచిపోయేలా 164 సీట్లను కట్టబెట్టి ఏలుకోమని భారీ చాన్స్ ఇచ్చారు. ఇదిలా ఉంటే 2014లో విభజన ఏపీలో తొలిసారి సీఎం గా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు చాలా దూరదృష్టిలో అమరావతి రాజధాని నిర్మాణానికి తలపెట్టారు. ప్రపంచ రాజధానిగా చేయాలని అనుకున్నారు. గొప్ప గొప్ప డిజైన్లు వేయించారు. నవ నగరాల నిర్మాణం అని కూడా ప్రతిపాదించారు. పేరెన్నిక గన్న ప్రఖ్యాత సంస్థలను అమరావతి రాజధానికి రప్పించి పెట్టుబడులు పెట్టించారు. వారికి భూ కేటాయింపులు చేశారు. అన్నీ అనుకున్నట్లుగా జరిగే ఈ పాటికి అమరావతి

వార్త 3 లో...

**వైకాపా ఐదేళ్ల పాలనలో ఏపీ రాజధాని అమరావతి పరిస్థితి దయనీయంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఎక్కడ అంటే ఏమో అనే పరిస్థితికి ప్రజలు వచ్చారు. మూడు రాజధానులు అంటూ వైసీపీ చేసిన విన్యాసానికి ప్రజలతో సహా, రాజకీయ పరిశీలకు బిత్తర పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో అమరావతి రాజధాని పనులు చకచకా సాగుతున్నాయి. దీనికి తగ్గట్లు కేంద్రం కూడా భారీగా ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు రావడం, పెద్ద ఎత్తున ఇప్పటికే నిధులు విడుదల చేసింది.రూ. 30 వేల కోట్లతో రాజధానిని అమరావతిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అమరావతికి అన్ని హంగులు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించారు. పెద్ద పెద్ద కంపెనీలను, పెట్టుబడిదారులను అమరావతి రప్పించేందుకు వ్యూహాత్మకంగా ప్రణాళికను రూపొందిస్తుంది.....**

## నగరాభివద్ధికి రూ.60 కోట్ల ప్రతిపాదనలు
# ఆమోదం





- 230 అభివృద్ధి అంశాలపై సుదీర్ఘ చర్చ
- అధికార, ప్రతిపక్ష పార్టీలకు సమప్రాధాన్యతనిచ్చిన మేయర్

గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో సుమారు 60 కోట్ల రూపాయలతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించుటకు స్థాయిసంఘం ఆమోదం తెలిపిందని అధ్యక్షులు, నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. శుక్రవారం స్థాయి సంఘం అధ్యక్షుల వారి ఛాంబర్ (మేయర్ ఛాంబర్) లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తో కలిసి నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు ప్రతిపాదించిన 230 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా స్థాయి సంఘ అధ్యక్షులు, మేయర్ మాట్లాడుతూ, వార్డుల వారీగా జరిగే అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం స్తానిక కార్పోరేటర్లకు ముందస్తు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. గుంటూరు నగరంలో కుల మత పార్టీలకతీతంగా ప్రధానంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నగర పాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లలో లీజులు పూర్తైన షాప్ లకు నిబంధనల మేరకు లీజు రెన్యువల్ చేశామన్నారు. నగరంలో ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల పరిశీలనలో

వార్త 3 లో...

# సౌర విద్యుత్ ఒప్పందాల్లో సీఐడీ విచారణ జరిపించాలి

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ, మేజర్ న్యూస్ : సౌర విద్యుత్ ఒప్పందాలకు సంబంధించి వెలుగుచూసిన అవినీతి ఆరోపణలపై సీఐడీ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరుతామన్నారు అసెంబ్లీలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. సౌరవిద్యుత్ పేరిట వేలకోట్ల అవినీతి, దోపిడీలో అడ్డంగా దొరికిన దొంగ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అని, ఆ నిజాలన్నీ నిగ్గుతేల్చి, దోషులకు సరైన శిక్షలు పడాలంటే సరైన దర్యాప్తు జరగాల్సిందే అన్నారు. చేసిన నిర్వాకాలు చాలక మళ్లీ ప్రెస్‌మీట్‌లు పెట్టి బొంకాలని చూస్తున్నారని

వార్త 3 లో...

# పరిశ్రమలకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ కె.నాగలక్ష్మి ఆదేశం
- ఎగుమతుల ప్రోత్సాహక కమిటీతో సమావేశం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి సింగల్ విండో ద్వారా అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ విత్ ఇన్ ఎస్ ఎల్ ఏ లోనే అనుమతులు మంజూరు చేసేలా

వార్త 3 లో...

# పేదరికం ప్రతిభకు అడ్డుకారాదు

## - పిల్లి మాణిక్య రావు, లిడ్ క్యాప్ చైర్మన్



గుంటూరు, మేజర్ న్యూస్ : పేదరికం ప్రతిభకు అడ్డు కాకూడదని, ప్రతిభగల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత స్థాయికి ఎదిగిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, లిడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన సభలో పిల్లి మాణిక్యరావు ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అవస్థాపన సౌకర్యాలు, అనుభవం గల ప్రతిభ గల ఉపాధ్యాయులు, విశాలమైన క్రీడా ప్రాంగణాలతో ఉండగా మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు కనీస వసతులు లేకుండా అతి తక్కువ వేతనాలతో అధ్యాపకుల సేవలను వినియోగిస్తున్నట్టు వివరించారు. విద్యార్థులు అకుంఠిత దీక్షతో, ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని, కొమ్మాలపాటి శ్రీనివాసరావు లాంటి దాతలు ముందుకొచ్చి ప్రతిభగల విద్యార్థులకు ల్యాప్టాప్ లాంటి ఆధునిక పరికరాలు అందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఎన్ తిరుపతి రావు, ఆత్మకూరి ధర్మారెడ్డి, డి శ్రీనివాస రెడ్డి, టి ధనుంజయ రెడ్డి, వర్రె సుబ్రహ్మణ్యం, ఆలా అనంతరామయ్య, కె శంకర్రావు, సిహెచ్ శివాజీ, కె ఆనంద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

### పి.సి.ఆర్. లండన్ వాల్వ్ అంతర్జాతీయ వైద్య సదస్సులో

## ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వైద్యులకు ప్రశంసలు



గుంటూరు, వైద్యం మేజర్ న్యూస్: ఆధునిక వైద్య సాంకేతికతతో గుండె కవాటాలను ఓపెన్-హార్ట్ సర్జరీ అవసరం లేకుండా ట్రాన్స్‌కాథెటర్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ విధానంలో మార్చడం ఇప్పుడు సాధ్యమవుతుంది. ఈ మినిమల్ ఇన్వేజివ్ ప్రక్రియతో,తక్కువ రిస్క్‌తో మరియు వేగంగా కోలుకోవడం సాధ్యమవుతుంది. వృద్ధులు,ఆరోగ్య సమస్యలున్న రోగులకు ఇది అనుకూలంగా ఉంటుంది,ఈ విధానంలో ఓపెన్-హార్ట్ సర్జరీ అవసరాన్ని తొలగించి రిస్క్‌ను తగ్గిస్తుంది. ఇండియా వాల్వ్స్, పి.సి.ఆర్. టోక్యో వాల్వ్స్, పి.సి.ఆర్.లండన్ వాల్వ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రమేష్ హాస్పిటల్స్ చేపట్టిన క్లిష్టమైన చికిత్సా విధానాలు వైద్య నిపుణుల ప్రశంసలు అందుకున్నాయి. ఈ నెల 26వ తేదీన లండన్‌లో జరిగిన పి.సి.ఆర్. లండన్ వాల్వ్స్ సదస్సులో, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నూకవరపు రాజా రమేష్ పాల్గొని తీవ్ర లెఫ్ట్ వెంట్రికులర్ డిస్‌ఫంక్షన్ ఉన్న రోగికి అయోటిక్ కవాట మార్పిడి విజయవంతంగా నిర్వహించిన విధానంపై సదస్సులో హాజరైన సభ్యుల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రగతిలో తమ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ వైద్య బృందం కీలక పాత్ర పోషించిందని, వారి నైపుణ్యం మరియు కృషి వల్ల ఈ ఘనత సాధ్యమైందని తెలియచేస్తూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సీనియర్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు డాక్టర్.భాస్కరనాయుడు, డాక్టర్.జి.కృష్ణ మోహన్, డాక్టర్.సోమ నాథ్, డాక్టర్.రాజా రమేష్, డాక్టర్.అనూప్, డాక్టర్.రామ్ మనోహర్, డాక్టర్.మధుకృష్ణ, డాక్టర్.వెంకటేష్ రెడ్డి,డాక్టర్.చంద్ర మౌళి, డాక్టర్.షహనాజ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్.నాదెళ్ల గిరిబాబు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు : ఎంఏఓపి.శిరీష



దుగ్గిరాల, మేజిన్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని రైతులందరూ దళారులను నమ్మి తక్కువ దరకి వరి ధాన్య. ము ను అమ్ముకోవద్దని మండల వ్యవసాయ అధికారి పి.శిరీష రైతులకు సూచించారు. ప్రభుత్వం క్వింటాకు 2 300 రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని అలాగే ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోతాలను డిసిఎంఎస్ రైతు సేవ కేంద్రాల ద్వారా అందజేస్తుందని శిరీష తెలిపారు. ముఠా కూలి ఖర్చు ల కొరకు17 రూపాయల 17 పైసలు చొప్పున చెల్లిస్తుందని ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారని తెలిపారు. తేమశాతం 17% కంటే ఉంటే తరుగు లేకుండా 17 నుంచి 22% వరకు పెరిగిన ఒక్కొక్క పర్సంటేజ్ కు ఒక కేజీ చొప్పున తరుగు తీసి పూర్తి ధరను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కావున రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులను కలిసి మీ పేరును నమోదు చేసుకోవాలనిసిందిగా వ్యవసాయ అధికారి శిరీష రైతులకు సూచించారు.

# మాజీ రాష్ట్రపతి శ్రీరామ్ నాథ్ కోవింద్ ప్రత్యేక పూజలు

**పల్నాడు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో:** సుప్రసిద్ధ,శైవ క్షేత్రం. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన, పంచారామాలలో ఒకటైన పల్నాడు జిల్లాలోని అమరావతి అమరేశ్వర ఆలయంలో వేంచేసియున్న శ్రీ బాల చాముండేశ్వరి సమేత అమరేశ్వరస్వామివార్లను కుటుంబ సభ్యులతో భారత మాజీ రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. పూర్ణ




కుంభంతో వేద పండితులు భారత మాజీ రాష్ట్రపతి కి సాదర స్వాగతం పలుకగా, అమరావతి రాక సందర్భంగా పటిష్ట బందోబస్తును పోలీస్ ఉన్నత అధికారులు ఏర్పాటు చేశారు.. కార్యక్రమంలో ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటి, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసులు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి కోట ఆంజనేయులు, ఆలయ ఈఓ సునీల్ , స్థానిక వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలో వారం వారం నాటక శుక్రవారం ప్రదర్శన



**ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్:-** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎస్వీ బాల సుబ్రమణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ లో పర్ఫార్మింగ్ ఆర్ట్స్ నాటక విభాగం లో వారం వారం నాటక శుక్రవారం లో భాగంగా ప్రత్యేక ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో ఎం పి ఏ రెండవ సంవత్సరం విద్యార్థి కళాకారులు సమర్పించిన కమనీయం నాటిక ఆశాంతం ప్రేక్షకుల్ని రక్తి కట్టించింది. ఈ నాటిక 2024 నంది నాటక ఉత్సవాలలో ఉత్తమ నంది బహుమతిని అందుకుంది. ఈ నాటకాన్ని ప్రదర్శించిన లహరి, ఇంతియాజ్, స్టేజ్ మేనేజర్ గా భిక్ష రావు, సాంకేతిక సహకారాన్ని దినేష్, హసన్ లు అందించినట్లు థియేటర్ ఆర్ట్స్ శాఖాధిపతి ప్రొఫెసర్ ఎల్.వి నాగభూషణరావు తెలియజేశారు.

# కార్తీక మాసం సందర్భంగా మహా అన్నదానం



**మాచవరం మేజర్ న్యూస్**

మాచవరం భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవాలయం వంకాయల బుగ్గయ్య శివాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం దేవస్థానం వారి ఆధ్వర్యంలో దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చెన్నకేశవ దేవాలయంలో మరో శివాలయంలో ఈ కార్తీక వనభోజనా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి విరాళాలు సమర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ ఆధ్వర్యంలో ఈ మహా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివాలయంలో ఏర్పాటు చేసిన కలిశాలకు హెూమ గుండాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా వెంకట కోటయ్యను శివాలయం ఆలయ ధర్మకర్తలు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, ఆర్యవైశ్య నాయకులు,దుశ్శాలవాలతో సన్మానించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని. కోసం బాబు మాస్టర్ ప్లాన్ ..!

(మొదటి పేజీ తరువాయి)

ఒక రూపునకూ షేపునకూ వచ్చేది అని అంటున్నారు.

అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని కదపాలని చూసింది అన్న విమర్శలు ఎదుర్కొంది. అమరావతిని ఏమీ చేయడం లేదు అది శాసన రాజధానిగా ఉంటుందని వైసీపీ చెప్పినా అక్కడ తట్టెడు మట్టి వేసి ఏదైనా అభివృద్ధి పని తలపెట్టకపోవడంతో పాటు విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్ అంటూ ప్రచారం చేయడం తో కథ రివర్స్ అయింది. పోనీ విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అయినా చేశారా అంటే అదీ లేదు. కర్నూల్ కి హై కోర్టు అన్నారు కానీ అక్కడ కూడా ఏమీ జరగలేదు. ఇలా మూడు ప్రాంతాల ప్రజల మనోభావాలతో వైసీపీ రాజకీయం చేసిందని ప్రత్యర్ధి పార్టీలు చేసిన ప్రచారమే జనాగ్రహానికి కారణం కూడా అయింది. మొత్తానికి వైసీపీని ఘోరంగా మూడు ప్రాంతాలలోనూ ఓడించేశారు.ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన తొలి ప్రాధాన్యత అమరావతి మీదనే ఉంచింది. అమరావతిలో గత అయిదేళ్ళలో అభివృద్ధి కానరాక అడవి మాదిరిగా అంతా తయారైంది. దాంతో జంగిల్ క్లియరెన్స్ కి అంతా సిద్ధం చేసింది. ఆ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. మరో వైపు చూస్తే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడవసారి అధికారంలోకి రావడంలో కీలకమైన పాత్ర పోషించిన టీడీపీ తన పలుకుబడిని ఈ విధంగా వాడుకుని అమరావతికి ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల నిధులను మంజూరు చేయించుకుంది.

మరో వైపు వివిధ ఏజెన్సీల ద్వారా ఇంకో 12 వేల కోట్ల రూపాయలను కూడా నిధులను సేకరిస్తోంది. దాదాపుగా ముప్పయి వేల కోట్ల రూపాయల నిధులతో అమరావతి రాజధానిని 2027 నాటికల్లా ఒక షేప్ కు తీసుకురావాలని టీడీపీ కూటమి తలపోస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే అమరావతి రాజధాని అని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ అయితే ఇప్పటిదాకా రిలీజ్ చేయలేదు. దాని మీద విశాఖకు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి ఒకరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. ఇక కూటమి ప్రభుత్వం కూడా ఈ విషయంలో అప్రమత్తంగానే ఉంది. అమరావతి ఏపీకి రాజధని అని గెజిట్ నోటిఫికేషన్ తెచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కూడా ఉన్నందువల్ల బీజేపీ చెవిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయం వేశారు అని అంటున్నారు. దానికి కేంద్ర పెద్దలు కూడా సానుకూలంగా స్పందించారు అని అంటున్నారు. డిసెంబర్ నెలాఖరులోగా అమరావతి ఏపీకి రాజధాని అని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తుంది. అదే కనుక జరిగితే అమరావతికి అదే అతి పెద్ద రాజముద్ర గా ఉంటుంది అని అంటున్నారు. అమరావతి రాజధానిని ఇక మీద ఎవరు అధికారంలోకి వచ్చినా కదిపేందుకు వీలు ఉండదని అంటున్నారు. ఆ విధంగా గట్టి బిగింపులతోనే కూటమి ప్రభుత్వం అమరావతిని ఏపీకి శాశ్వత రజాధానిగా చేయబోతోంది. దాని వల్ల పెట్టుబడులు పెట్టే వారికి పరిశ్రమలు స్థాపించేవారికి కూడా పూర్తి స్థాయిలో నమ్మకం వస్తుందని అంటున్నారు. ఒక్క గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ అయితే చాలు అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని అంటున్నారు. మొత్తానికి వైసీపీ నినాదం అయిన మూడు రాజధానుల ముచ్చట చరిత్రలోనే కలిసిపోతుంది అని అంటున్నారు అమరావతి ఏపీకి ఎప్పటికీ శాశ్వత రాజధానిగా ఉండబోతోంది అని అంటున్నారు. దాంతో ఎవరికీ ఏ డౌట్లూ లేకుండా కేంద్రం రాజముద్ర వేయనుంది అని అంటున్నారు.

## నగరాభివృద్ధికి రూ.60 కోట్ల ప్రతిపాదనలు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సి.సి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. విలీన గ్రామాల్లో కూడా నూతనంగా సిసి డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. సదరు సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు సంకురి శ్రీనివాసరావు, షేక్ మహమూద్, కాంద్రుకుంట గురవయ్య, మల్లెబోయిన శ్రీవల్లి, పాపతోటి అంబేద్కర్, శ్యామల వెంకటరమణా దేవి, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమీషనర్లు డి. శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ఒప్పందాల్లో సీఐడీ విచారణ జరిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు జీవీ. నాడు అధికారం చేతుల్లో ఉంది కదా అని కేంద్ర విద్యుత్‌చట్టాన్ని తుంగలోకి తొక్కి, బిడ్డింగ్ రూల్స్‌కు విరుద్ధంగా బరితెగించి దోపిడీకి పాల్పడ్డారని, ఇప్పుడు దొరికి పోయేసరికి ఏమీ ఎరగనట్లు మాట్లాడుతున్నా రని చురకలు వేశారు. రాష్ట్రంలో అరాచక పాలనతో అన్ని వ్యవస్థల్ని విధ్వం చేసింది కాక రూ. 10 లక్షల కోట్లు అప్పులచేసి ఇప్పుడొచ్చి సంపదసృష్టించామంటే ప్రజలు నవ్వుతున్నారన్నారు జీవీ. జగన్ సంపదసృష్టి మాట దేవుడెరుగు గానీ అతడి రివర్స్, అవినీతి పరిపాలనతో ఏపీ 5ఏళ్లలో 50ఏళ్లు వెనక్కుపోయిందని వాపోయారు. ఇప్పుడు జగన్ చెబుతున్నట్లు సౌర ఒప్పం దాల్లో అతడి గ్యాంగ్ ఏ తప్పుచేయకుంటే వారి అవినీతిపై అమెరికాలో కేసు ఎందుకు పెడతారని సూటిగా ప్రశ్నించారు.

నాటి రాష్ట్ర విద్యుత్ మంత్రికే తెలియకుండా అర్ధరాత్రి ఒప్పందం ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందో కూడా జగన్ సమాధానం చెప్పాలన్నారు జీవీ. సెకీతో సౌర విద్యుత్ ఒప్పందానికి సంబంధించి వచ్చిన ప్రతిపాదనలపై ఒక్కరోజులో క్యాబినెట్ ఆమోదం ఎలా పొందారు? ఏం చర్చించారు? అనే విషయాలు కూడా ప్రజలకే వివరించాలన్నారు. కేవలం కమీషన్ల కక్కుర్తి, తన ఒక్కడి ధనదాహం కోసం, స్వార్థం కోసం 25ఏళ్ల పాటు రాష్ట్రప్రజల ప్రయోజనాలను జగన్ తాకట్టుపెట్టారని తూర్పార బట్టారు. అందుకే సెకీ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై సీఐడీ విచారణకు ఆదేశించాలని కోరుతున్నట్లు తెలిపారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు.

## పరిశ్రమలకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ( డీఐఈపీసీ) సమావేశం, జిల్లా క్రైసిస్ గ్రూప్ (డీసీజీ) సమావేశం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. డీఐఈపీసీ సమావేశం అజెండా అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన వివిధ శాఖల అనుమతులు మంజూరుకు సమన్వయంతో చర్యలు తీసుకొని నివేదిక అందించాలన్నారు. ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం 2024-25 క్రింద ఋణాలు మంజూరు చేసిన ఎంఎస్ఎంఇ లు గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమల రాయితీలకు సంబంధించి 16 క్లెయిమ్స్ కు రూ. 1,11,62,027/- మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆమోదించారు. పియం విశ్వకర్మ ట్రైనింగ్ కు 2740 మంది ఎన్రోల్ చేసుకున్నట్లు తెలిపారు. క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు అవసరమైన అన్ని చర్యలు అన్ని శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఇ సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికా ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ బి. హిజ్జా మనోరమ , ఏపీ ఎస్ ఎఫ్ సి మేనేజర్ అజిత, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ( ఎఫ్ ఏ సి ) టి. రాజు , ఏపిపిసిబిఈఈ ఎండి నజీనా బేగం , జే. హరిబాబు , ఈఈ /టిసీఆర్డీఏ , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ జయలక్ష్మి , ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కే మంగాదేవి, నాబార్డ్ డిడియం జి. శరత్ బాబు , సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూధన రావు , జియంసి డిప్యూటీ కోమమిశశివనే ఓబులేశు , ఎల్ డిఎం మహిపాల్ రెడ్డి , సిక్కి ఆర్ఎం పరిమళ, డిసిఎల్ ఏ. గాయత్రి దేవి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిడి వందనం, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం. శ్రీనివాసర్ రెడ్డి, డిటీసీ కే. సీతారామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికల ఎదుగుదల వారి ఆరోగ్యమే పునాది

### -కిశోరి వికాసం శిక్షకుల శిక్షణలో

### -ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి

గుంటూరు మేజర్ న్యూస్ : జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ, గుంటూరు వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కిశోరి వికాసం శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో శుక్రవారం నందు నిర్వహించడం జరిగింది. గ్రామ, వార్డు స్థాయి వరకు గల అన్ని పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలు, జూనియర్ కళాశాలలు, సముదాయాలలో బాలలపై జరిగే దోపిడీ, హింస, వేధింపులకు కారణమయ్యే బాల్యవివాహాలు, బాలలపై లైంగిక నేరాలు, అక్రమ రవాణా మొదలగు అంశాలతో పాటుగా సమతుల ఆహారం, ఆరోగ్యం, స్వీయ రక్షణ విధానాలు, ఋతుక్రమ పరిశుభ్రత మొదలగు అంశాలపై జిల్లా స్థాయిలో వివిధ ప్రభుత్వ శాఖల నుంచి ఎంపిక చేయబడిన అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమము, విద్య, వైద్య, డి.ఆర్.డి.ఏ., సెర్ప్ , ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్, నగరపాలక తదితర ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన అధికారులకు ఈ శిక్షణా కార్యక్రమంలో నోడల్ అధికారులుగా శిక్షణ ఇవ్వబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి పాల్గొని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ దశలలో బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, కమిటీ సభ్యుల పనితీరు, వివిధ బాలల రక్షణ చట్టాల అమలులో కమిటీ సభ్యుల పాత్ర మొదలగు విషయాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం. ఉమాదేవి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కిశోర వికాసం ముఖ్య ఉద్దేశ్యాన్ని, ఈ కార్యక్రమాన్ని గ్రామ / వార్డు స్థాయి వరకు విస్తృత ప్రచారం చేసే కార్యక్రమంలో వివిధ శాఖల మధ్య సమన్వయం, జిల్లాస్థాయి శిక్షకుల పాత్ర తదితర విషయాలు గురించి వివరించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి కృష్ణ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి విజయ్ కుమార్, నోడల్ అధికారి శ్రీవాణి, ఎ.పి.ఎం. మురళి, డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారి వై.పి.రెడ్డి, బచ్ పన్ బచావో ఆందోలన్ సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ బి. తిరుపతిరావు లతో పాటుగా గుంటూరు ఉమెన్స్ కాలేజీ, గుంటూరు మెడికల్ కాలేజీ నుండి బోధన శిక్షకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి వెలుగు ఆఫీసులో సాధారణ సమావేశం

- మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలి.
- అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలి.
- సమావేశంలో మాట్లాడిన వెల్దుర్తి ఏ.పి.ఎం అంజి నాయక్



వెల్దుర్తి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండల కేంద్రమైన వెల్దుర్తిలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం (వెలుగు) నందు శుక్రవారం సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏ.పి.యం అంజి నాయక్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రతి మహిళను గౌరవించాలని, వారితో గౌరవప్రదంగా ప్రవర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. తదుపరి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించి, అగ్నిప్రమాదం జరగటానికి గల కారణాలను వివరించారు. అనంతరం గ్రామాల్లోని పరిశుభ్రత గురించి శనివారం నర్సరావుపేట లో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం వలన జరిగే ప్రయోజన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హాజరైన సభ్యులతో కలిసి మహిళలను గౌరవించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, ఏ.పి.యం అంజి నాయక్, ఏఎల్ ఎ.అమరలింగేశ్వర రావు, సీ.సీ లు, సీ.సి.ఎస్ లు, వి.వో.ఎస్ లు పాల్గొన్నారు.

## రేపు శివాలయంలో రాహుకేతు పూజలు

- తెల్లవారుజాము గం.4.00 నుండి పూజలు ప్రారంభం
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు



పెదకాకాని, మేజర్ న్యూస్:- పెద కాకాని శివాలయంలో కార్తీకమాస అమావాస్య ఆదివారము సందర్భ ముగా శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో రాహుకేతు గ్రహ పూజలు భక్తులు జరిపించుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ కె.బి. శ్రీనివాసరావు తెలిపారు. భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని రాహుకేతు పూజ మండపము వద్ద ప్రత్యేక షామియానాలు, క్యూలైనులు, త్రాగునీరు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారము తెల్లవారుజామున గం.4-00 నుండి సాయంత్రం గం.4-30 రాహుకేతు పూజ టిక్కెట్లు ఆలయ ప్రధాన కౌంటరు నుందు అందుబాటులో ఉందునని, ఆన్లైన్ ద్వారా టిక్కెట్ ముందస్తుగా పొందవచ్చునని ఆలయ తెలిపారు.రాహుకేతు గ్రహ పూజలు విశిష్టతను ఆలయ స్థానాచార్యులు పొత్తూరు సాంబశివరావు తెలుపుచూ జన్మ నక్షత్రము నందు కాలసర్ప దోషములుండుట, రాహుకేతు గ్రహములు, అంతర్దశలు నీచస్థితిలో ఉన్నప్పుడు ఎంతకు వివాహము కాకుండుట, కుటుంబ సభ్యుల మధ్య వివాదములు, సంతానం, వ్యవసాయ ఫలసాయం లేకుండుట, వ్యాపార అభివృద్ధి చెందకుండుట, తీర్చలేని రుణబాధలు, అనారోగ్య సమస్యలు, జీవిత భాగస్వామితో సమస్యలు తదితరములు ఉండునని తెలిపారు. రాహుకేతు గ్రహములకు పూజలు జరిపించుకున్న యెడల గ్రహ దోషాల నుండి విముక్తి పొంది తగిన ప్రతిఫలం పొందగలరని ఆలయ స్థానాచార్యులు తెలిపారు. అమావాస్య ఆదివారముతో కలిసి వచ్చినందున రాహుకేతు గ్రహ పూజలకు విశేషమైన రోజు అగుటచే భక్తులు దేవస్థానమునకు విచ్చేసి సదరు అవకాశము వినియోగించుకొని రాహుకేతు గ్రహ పూజలు జరిపించుకొని వారి వారి సమస్యల నుండి విముక్తి పొందవలసినదిగా తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను, భవితా కేంద్రాన్ని పరిశీలించిన డీఈఓ విద్యాశాఖాధికారి సి.వి.రేణుక



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని బ్రాడీపేటలో ఉన్న శారదానికేతనము ఓరియంటల్ గవర్నమెంట్ హైస్కూల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, భవితా కేంద్రాన్ని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా 8వ తరగతి విద్యార్థులతో సంస్కృతంలో శ్లోకములు చదివించారు, 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించి సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనం పరిశీలించారు, అందరు విద్యార్థినీలు యూనిఫాంలో ఉండటం, మధ్యాహ్న భోజనం అందరు తీసుకోవడం, పాఠశాల పరిసరాలు అంతా పరిశుభ్రంగా వుండటం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యన్.ఉషాకుమారిని ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు లయన్స్ క్లబ్ అఫ్ పట్టిభిపురం మాజీ గవర్నర్ నూతలపాటి వీరప్రకాశ్, యన్.ఆర్.ఐ.. కాంద్ర అప్పారావు, లక్ష్మారెడ్డిలు 50 లక్షల వ్యయంతో తరగతి గదుల కొరకు భవనాలు నిర్మించుటకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని లయన్స్ క్లబ్ తరుపున పాఠశాలకు రెండున్నర లక్షల వ్యయంతో బెంచీలు, మంచి నీటి సదుపాయం కల్పించటం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి వారిని అభినందించారు. భవితా సెంటర్ ను పరిశీలించి ఇలాంటి అంగవైకల్యం కల్గిన విద్యార్థుల పట్ల సహృదయతను చూపుతూ, వారిని ప్రోత్సహించాలని వారు భవిష్యత్తులో వారి పనులు వారు చేసుకోనేటట్లు తయారు చేయాలని విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన చూసి వారిని అభినందించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి ఈ సందర్భముగా డిసెంబర్-7వ తేదిన జరగనున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశ మును చక్కగా నిర్వహించాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయుల వారికి సూచించారు.

## కార్మిక పక్షపాతి మేయర్

పెండింగ్ బకాయిల చెల్లింపులకు స్థాయి సంఘం ఆమోదం

కార్మిక సంఘం నేత మధుబాబు



గుంటూరు మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థలో మేయర్ అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘం సమావేశంలో ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్- టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అభ్యర్థన మేరకు నగరపాలక సంస్థలో వివిధ రిజర్వాయర్లలో ఔట్సోర్సింగ్ పద్ధతి పై విధులు నిర్వహిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కార్మికులు 70 మందికి 2020 ఆగస్ట్ నుండి 2021 ఏప్రిల్ వరకు 9 నెలల కాలానికి ఒక్కొక్క కార్మికునికి నెలకి మూడు వేల రూపాయలు చొప్పున 9 నెలల కాలానికి 27 వేల రూపాయలు 70 మందికి 18 లక్షల 90 వేల రూపాయలు రావలసిన బకాయిలను మేయర్ కార్మికుల పట్ల వారికి ఉన్న ఉదాసీనతను చూపి శుక్రవారం స్థాయి సంఘం సమావేశంలో ఆ మొత్తం కార్మికులకు ఇచ్చే విధంగా ఆమోదింపజేసినందుకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులుమూడి మధుబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ 2020 ఆగస్టు నుండి 2021 ఏప్రిల్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికుల జీతం నెలకు 15000 రూపాయలు ఉండగా అప్పట్లో ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ లో నమోదు చేసే క్రమంలో వారి జీతం 15 వేలకు బదులు 12,000గా నమోదు చేసి ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ నుండి వారికి 12 వేల రూపాయలు మాత్రమే జీతం చెల్లించారనీ అప్పటి ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం మా యూనియన్ కార్మికులకు రావలసిన పదిహేను వేల రూపాయలు చెల్లించలేదని ఆ మూడు వేల రూపాయలు బకాయిలన స్థాయి సంఘం సమావేశంలో చర్చించి తీర్మానం చేయించి 70మందికి రావలసిన ఈ 18 లక్షల 90 వేల రూపాయలను ఇప్పించాలని మేయర్ కి విన్నవించగా వారు సహృదయంతో ఆలోచించి స్థాయి సంఘ సమావేశంలో తీర్మానం చేయించి నందుకు మధుబాబు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజం -వినుకొండ రాజారావు



గుంటూరు మేజర్ న్యూస్ :ఇండస్ట్రీస్ విభాగం అడిషనల్ డైరెక్టర్గా ఎవి.పటేల్ పదవి విరమణ శుక్రవారం కార్యాలయం లో ఘనంగా జరిగింది. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అనుపల్లి అప్పారావు మాట్లాడుతూ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్లో అడిషనల్ డైరెక్టర్ గా అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి సేవలు అందించడంలో తనదైన శైలిలో విధులు నిర్వహించి ప్రభుత్వ ఉన్నతాధికారు మననల్ని పొందారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో విభజన ఆంధ్ర ప్రదేశ్ లో అనేక సేవలు అందించి శుక్రవారం అడిషనల్ డైరెక్టర్ గా పదవీ విరమణ చేయుచున్న ఏవి పటేల్ కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినుకొండ రాజారావు, ఉపాధ్యక్షులు ఏపీపీఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ దేవానంద్, ప్రముఖ ఇంజనీర్ నెహెమ్యా, ప్రొఫెసర్ గరికపాటి రమేష్, ఎస్టియు లీడర్ కొమ్ము ప్రసాద్, తదితరులు ఏపీఐఐసీసీ బిల్డింగ్ లో జరిగిన పదవి విరమణ కార్యక్రమంలోఎవి. పటేల్ కి జరిగిన సన్మాన కార్యక్రమంలో పటేల్ ని ఘనంగా సత్కరించి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, అలాగే ఫోరం ప్రధాన కార్యదర్శి వినుకొండ రాజారావు మాట్లాడుతూ ఏ ఉద్యోగికైనా పదవీ విరమణ తోనే జీవితం అయిపోలేదని స్వేచ్ఛ, వాయువులు సమాజంలో పూర్తిస్థాయిలో అందించడానికి అవకాశం పూర్తిగా ఉన్నందున సామాజిక కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలన్నారు. భవిష్యత్ తరాలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పదవి విరమణ తోనే ఏవి పటేల్ కి వచ్చిందని వినుకొండ రాజారావు తెలియజేశారు.

## రిషితేశ్వరికి దక్కని న్యాయం -ఎస్ఎఫ్ఐ




గుంటూరు మేజర్ న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 2015 జూలై 14వ తేదీన ఆర్కిటెక్చర్ చదువుతున్న రిషితేశ్వరి అనే విద్యార్థిని ర్యాగింగ్ వేధింపులు తట్టుకోలేక యూనివర్సిటీ హాస్టల్ గదిలో ఉరి వేసుకొని చనిపోయింది. చనిపోయేముందు సూసైడ్ నోట్ లో తన ఆత్మహత్యకు కారణం ర్యాగింగ్ అని తనని సీనియర్ విద్యార్థులు వేధిస్తున్నారని వివరంగా వివరంగా సూసైడ్ నోట్ రాసి చనిపోయింది.ఈ కేసులో ముగ్గురు విద్యార్థుల ను అప్పుడు ఆర్కిటెక్చర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బాబూరావుని నిందితులుగా వారి తల్లిదండ్రులు కేసు నమోదు చేశారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి కేసు నడుస్తుంది. ఈరోజు న్యాయస్థానం తీర్పునిస్తూ ఈ కేసు కొట్టి వేయటంని బాధాకరం. విద్యార్థులోకం ర్యాగింగ్ వేధింపుల నుండి తట్టుకోలేక చనిపోయిన విద్యార్థికి న్యాయం చేయకుండా ఇటువంటి తీర్పులు న్యాయస్థానాలు ఇవ్వటం చాలా ఆశ్చర్యమని తక్షణమే రిషితేశ్వరి కేసులో నిందితులను శిక్షించాలని ప్రభుత్వం పైకోర్టుకి అపీల్ చేయాలి డిమాండ్ చేస్తున్నాం. .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్కే సమీర్ నగర అధ్యక్షుడు యశ్వంత్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గిరాలలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో

## ఆందోళన చెందుతున్న ప్రజలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్: దుగ్గిరాల మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడం తో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు .మండల కేంద్రమైన దుగ్గిరాలలో వివిధ గ్రామాల నుండి వివిధ కార్యాలయాలకు రావడం జరుగుతుంది .తద్వారా ఆధార్ అనుసంధానం కోసం పంచాయతీ కార్యాలయం లోని సచివాలయం కు వెళితే ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు పలు అవస్థలు పడుతున్నారు. గతంలో ఆధార్ సెంటర్ లో పనిచేసే ఉద్యోగి ఉండేవారిని బదిలీలపై వెళ్లిన నాటి నుండి ఈనాటి వరకు ఆధార్ కేంద్రంలో. పనిచేసే ఉద్యోగులు. లేకపోవడంతో ప్రజలు పలు. ఇక్కట్లకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలలు తరబడి కావస్తున్న సచివాలయం లోని ఆధార్ కేంద్రంలో ఉద్యోగి లేకపోవడం నివ్వెర. పరుస్తుంది .ఏది ఏమైనా మండల కేంద్రమైన దుగ్గిరాల లో పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నప్పటికీ ప్రజలు ఆధార అనుసంధానం కోసం వెళితే ఆధార్ కేంద్రం లోఉద్యోగులు లేకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు .ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గుర్తించి తక్షణమే దుగ్గిరాలలో ఆధార్ కేంద్రం సుఏర్పాటు చేయాలని దుగ్గిరాల ప్రజలతో పాటు మండల గ్రామాల ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు.

## 11 గంటలైనా తెరుచుకోని సచివాలయం తలుపులు

బొల్లాపల్లి, మేజర్ న్యూస్ : బొల్లాపల్లి మండలం చక్రాయ పాలెం గ్రామంలో గ్రామ సచివాలయం లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగం అంటే విలువ లేకుండా ఉద్యోగస్తులు తన పని టైం లో పనిచేయకుండా కాలాన్ని గడుపుతూ 11 గంటలు అయినా సరే కార్యాలయాలు తెరవకుండా మూసి ఉంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు మేము ఒక పది నిమిషాలు లేటుగా వస్తే మా పనులను పక్కన పెట్టే అధికారులు వాళ్లు ఇంత టైం అయినా కార్యాలయం తెరవకపోతే మాకు ఇబ్బందిగా ఉండదా అని ప్రజలు అడుగుతున్నారు ప్రజలకు మా ప్రాంతం వెనుక బడినటువంటి ప్రాంతంగా ఉన్నప్పటికీ మా ప్రాంతంలోని ప్రజలకు జవాబుదారీతనముగా ఉండవలసిన అధికారులే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే మేమేం చేయాలి అంటూ మేము ఫిర్యాదులు చేయడానికి ఆ ఆఫీస్‌లో ఎలాంటి ఫిర్యాదు బాక్సులు కానీ ఫిర్యాదు చేయవలసిన వాళ్ళ నెంబర్లు కానీ




ఎందుకు వాటిని ఉంచలేకపోతున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి వాటిని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

## మేనేజ్మెంట్ విద్యార్థులు లైఫ్ స్కిల్స్ ను పెంచుకోవాలి

పెదకాకాని, మేజర్ న్యూస్ :- ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో మేనేజ్మెంట్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు లైఫ్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య పి. రఘునాథరెడ్డి సూచించారు. వర్సిటీలోని కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ విభాగాలు సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ పై శుక్రవారం ఒకరోజు వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ కు విభాగాధిపతి ఆచార్య రామినేని శివరాం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ మేనేజ్మెంట్ విద్యార్థులకు నెట్వర్క్ కమ్యూనికేషన్ యొక్క ఆవశ్యకత పై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థి వ్యక్తిగత వృత్తిపరంగా అవి ఎలా ఉపయోగపడతాయో వివరిం చారు. నెట్వర్క్ని పెంపొందించు కోవడం కోసం సోషల్ , ఎమోషనల్



వెర్బల్, నాన్ వెర్బల్, కమ్యూనికేషన్లు చాలా అవసరం అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ వర్క్ షాప్ లో విభాగం అధ్యాపకులు డాక్టర్ రత్న కిషోర్, డాక్టర్ ప్రసన్న కుమార్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### వరి పొలంలో పంట కోత ప్రయోగాలు

నకరికల్లు, మేజర్ న్యూస్: ఈ కార్యక్రమంలో సహాయ వ్యవ సాయ సంచాలకులు పిడుగురాళ్ల వారు బి.శ్రీకృష్ణదేవ రాయలు సూపర్వైజర్ ఆఫీసర్గా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో 5X5 మీటర్ల విస్తీర్ణంలో వరి పంటను కోసి నూర్పిడి చేసి వచ్చిన ధాన్యమును కాటా వేయగా 16.790Kgs పంట దిగుబడి వచ్చినది.దీనిని బట్టి ఎకరాకు 32 నుంచి 33 బస్తాల దిగుబడి రైతుకి రావడం జరుగుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ



అధికారి కే. దేవదాసు, గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాని, వై.ప్రభాకర్లు, రైతు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం సేవలు అభినందనీయం

**- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**

సత్తెనపల్లి, మేజర్ న్యూస్: గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను నిర్వహించి ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని రఘురాం నగర్ లో ఉన్న ఎమ్మెల్యే కన్నా కార్యాలయంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం నూతన కమిటీ అధ్యక్షులు, వారి కార్యవర్గం ఎమ్మెల్యే కన్నాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా నూతన బిడ్డ కమిటీ సభ్యులందరినీ సత్కరించారు. సంస్థ అభివృద్ధికి అందరు కృషి చేయాలి అని మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో చలివేంద్ర సంఘము అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు (కొండలు), గోశాల అధ్యక్షులు పెండ్యాల కాశీ మల్లేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి దోగిపర్తి సత్యనారాయణ,మాజీ మున్సిపల్ చైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాథం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు,మాజీ ఆర్య వైశ్య



చలివేంద్ర సంఘము అధ్యక్షులు కొత్త లక్ష్మయ్య,రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు పోతు గంటి రామ కోటేశ్వరరావు,దివ్వెల శ్రీనివాసరావులు సంస్థ ఉపాధ్యక్షులు ఆత్మకూరి హరనాథ్,అన్నం బాల సుబ్రమణ్యం, కార్యదర్శులు గుండా పూర్ణచంద్రరావు, గార్లపాటి నరసింహ రావు, బాలనాగు శివ కోటేశ్వరరావు,నోముల వెంకట రమణ, కోశాధికారి కనమర్లపూడి సుబ్బారావు,ఉప కోశాధికారి తొమండ్రు సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు నారాయణ శ్రీనివాసరావు, వనమా శివ నాగేశ్వరరావు, భవిరిశెట్టి శివ రంజిత్ కుమార్, లఘుమవరపు రమేష్, కాకరపర్తి సుబ్రమణ్యం, చిలకల శ్రీనివాసరావు, దేవరశెట్టి సైదరావు, కటకం చంద్రశేఖర్, అయిన వోలు వెంకట శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

### మండలంలో ముగిసిన ఆధార్ క్యాంపులు : ఎంపీడీవో

మాచవరం, మేజర్ న్యూస్: మాచవరం మండలంలో ఈనెల 19 తేదీ నుండి ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 59 సేవలను ఆధార కేంద్రం ద్వారా ప్రజల



కు అందించడం జరిగిందని ఎంపీడీవో కే శ్రీనివాసరావు తెలిపారు. రెండో విడతగా ఈనెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఆధార్ క్యాంపులు నిర్వహించగా 109 సేవలను ప్రజలకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులే విద్యార్థుల ఆధార్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని హైస్కూల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఆధార్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వ ఆధార్ క్యాంపులను విడతలవారీగా గ్రామ సచివాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించి ఆధార్ సమస్యలను పరిష్కరించేందుకు ఈ క్యాంపులో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. మొర్జంపాడు పిన్నెల్లి సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు నరేష్, దిల్షాద్ లు ఆధార్ క్యాంపులో పాల్గొని ప్రజల ఆధార్ సమస్యలను పరిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆధార్ క్యాంపులు పర్యవేక్షణ చేశారు.

# అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు..

## జనవరి నుంచి పనులు



గుంటూరు, మేజర్ న్యూస్ రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. రాజధానిలో ఈఎస్‌ఐ ఆసుపత్రితో పాటు వైద్యకళాశాల కోసం 20 ఎకరాల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. గత తెదేపా ప్రభుత్వంలో కేటాయించిన పలు సంస్థలకు సమయం ముగియడంతో మరోసారి గడువు పొడిగించింది. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్‌కు 5 ఎకరాలు, ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీకి 0.8 ఎకరాలు, బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌కు 15 ఎకరాలు కేటాయించింది. ఎల్‌అండ్‌టీ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌కు 5 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి తెలిపారు. బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీకి 10 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. తితిదేకి గతంలో కేటాయించిన 25 ఎకరాలకు మంత్రివర్గ ఉపసంఘం అంగీకారం తెలిపింది. 131 మందికి గతంలో భూములు ఇచ్చాం, వాటితో పాటు కొత్త వారికి కూడా భూములు ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు ఇస్తున్నామన్నారు. ధరల అంశంలో ఒక పాలసీ తయారు చేస్తామని మంత్రి నారాయణ వివరించారు. వచ్చే నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ డిసెంబరు నెలాఖరుకు 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాలకు టెండర్లు పూర్తవుతాయన్నారు. వచ్చే జనవరి నుం చి రాజధానిలో పనులు మొదలవుతాయని వెల్లడించారు.

# లోకేష్ కళా క్రీడాప్రాంగణంలో "గుమ్మడి గోపాలకృష్ణ' కి సన్మానం



**తాడేపల్ మేజర్ న్యూస్ :**
ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రం సాంస్కృతిక వైభవానికి చిరునామాగా మారుతోందని లోకేష్ క్రీడా ప్రాంగణం కమిటీ ఛైర్మన్ కోగంటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తాడేపల్లి బైపాస్ రోడ్ లోని లోకేష్ క్రీడా ప్రాంగణం కమిటీ ఆధ్వర్యంలో గుమ్మడి గోపాలకృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కమిటీ కార్యదర్శి క్రొత్తపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కళారంగానికి టీడీపీ పక్షాన గుమ్మడి గోపాలకృష్ణ చేసిన సేవలను గుర్తించి నాటక అకాడమీ ఛైర్మన్ గా నియమించడం గొప్ప విషయమన్నారు. గుమ్మడి ప్రసంగిస్తూ తాడేపల్లి ప్రాంగణాన్ని లోకేష్ కళా క్రీడా ప్రాంగణం అని నామకరణం చేయడం విశేషమన్నారు. కళ అనేది మానవాళికి క్రమశిక్షణ, వివేకం, విచక్షణ అలవరుస్తుందన్నారు. తనకు నాటక అకాడమీ ఛైర్మన్ గా పదవినిచ్చి... రంగస్థల కళాకారులను ప్రోత్సహిస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోగంటి ప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం

## - ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభకర్



గుంటూరు మెజార్ న్యూస్: వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను అందించేందుకు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి బాధితులు బారులు తీరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభకర్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు సమస్యలను దేగక ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు.బాధితుల నుంచి ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ అర్జీలు స్వీకరించి విచారించి చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. , వైసీపీ దౌర్జన్యాలు,భూకబ్జాలు, రెవెన్యూ సమస్యలు, ఉద్యోగం, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ తదితర సమస్యలపై అర్జీలు అధికంగా వచ్చాయి.బాధితుల బాధలను శ్రద్ధగా ఆలకించి తగు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.తక్షణమే పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారించారు.పలు అర్జీలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వివిధ రకాల

# ఆధునిక సమాజంలో "ఫోటోగ్రఫీ"కి ప్రత్యేక ప్రాధాన్యత

## - విశ్రాంత జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ డి కోటేశ్వరరావు

గుంటూరు మేజర్ న్యూస్ :
ఆధునిక సమాజంలో లలిత కళల్లో చిత్రలేఖనం తర్వాత ఫోటోగ్రఫీ అత్యున్నత స్థానంలో విరాజిల్లుతున్నదని ఫోటోగ్రఫీ లేని వ్యవస్థను ఊహించలేకున్నామని విశ్రాంతి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ డి కోటేశ్వరరావు ఐపిఎస్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పద్మావతి కళ్యాణ వేదికపై ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ తో పాటు నిష్ణాతులైన ఫోటోగ్రాఫర్లకు అవార్డులు ఇచ్చే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి కోటేశ్వరరావు ఐపిఎస్ మాట్లాడుతూ తమ పోలీస్ వ్యవస్థలో నేరస్థులను కోర్టుకు సబ్మిట్ చేయటంలో సాక్షాధారాల లో ఫోటోగ్రఫీ అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ఫోటోగ్రఫీ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం తోపాటు రాష్ట్ర ఫోటోగ్రఫీ అకాడమీ కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి జిల్లాకు గర్వకారణమన్నారు.
విశిష్ట అతిథిగా పాల్గొన్న స ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఆఫ్ ఆర్ట్స్ కల్చర్ అండ్ హెరిటేజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వి ఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒక ఫోటోగ్రాఫ్ లక్ష మెదళ్లకు ఆలోచనలను కల్పిస్తుందన్నారు. నేచర్, వైల్డ్, వాటర్, అనిమల్, తదితర ఫోటోగ్రఫీ తో పాటు యుద్ధ సన్నివేశాల చిత్రీకరణలో జీవితాలను మనంగా పెడుతున్న వారు ఉన్నారని చెప్పారు. నైపుణ్యాలను ప్రదర్శించే ఫోటోగ్రాఫర్లకు విస్తృతమైన ఉపాధి అవకాశాలతో పాటు సంఘంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నదని చెప్పారు. చిత్రకళకు పర్యాయపదంగా ఫోటోగ్రఫీ అద్భుతమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన అకాడమీ కార్యదర్శి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మానవ జీవన విధానంలో ఫోటోగ్రఫీ కీలకపాత్ర పోషిస్తున్నది అన్నారు ఫోటోగ్రఫీ స్థాయిని నూతనత్వాన్ని పెంచేలా సంఘ సభ్యుల సహకారంతో




విస్తృతమైన కార్యక్రమాలు అమలు చేయబోతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతి ప్రకాశనం గావించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఏరియల్ ఫోటోగ్రాఫర్ రవికాంత్ కుర్మా ల తో పాటు 20 మందికి పైగా వివిధ రంగాలలో నిష్ణాతులైన ఫోటోగ్రాఫర్లను శాలువా, జ్ఞాపిక, సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్పి నాగరాజు, ఏపీ ఫోటోగ్రఫీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు, మాలతి, ఫోటోగ్రఫీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతటా బియ్యం మాఫియా విస్తరించింది

## - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్య



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టులో పిడీఎస్ బియ్యం తనిఖీలు చేపట్టారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ “కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 51 వేల టన్నుల బియ్యాన్ని సీజ్ చేశాం. దీనిలో 26 వేల టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించాం. సరకును సీజ్ చేసినా, దాన్ని కోర్టు నుంచి విడిపించేందుకు పెద్ద వ్యక్తుల ప్రయత్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పూర్తి పారదృకతతో పని చేస్తుంది. ప్రజా ధనాన్ని రక్షించాలనే బలమైన కాంక్షతో ప్రభుత్వం పని చేస్తుంది. బియ్యం మాఫియా వెనుక ఉన్న అసలు శక్తులను కచ్చితంగా బయటపెడతాం. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఈ మాఫియా విస్తరించింది. దీన్ని ఎలా ఎదుర్కోవాలనేది, ప్రజలకు అవసరం అయిన బియ్యం వారికి చెందేలా చూస్తాం” అన్నారు.

# మైనార్టీ వ్యవహారాల సలహాదారుడు షరీఫ్ కు శుభాకాంక్షలు తెలిపిన : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ శుక్రవారం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారుడుగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ షరీఫ్ కి శాలువా కప్పి పుష్పగుచ్చాలతో గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసిర్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి వెన్నంటే ఉండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కోసం కృషి చేసిన వ్యక్తి మొహమ్మద్ షరీఫ్ సబ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీకి చేసిన సేవలకు గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చి శాసనమండలి చైర్మన్ గా మరియు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారుడుగా నియమించి మైనార్టీలకు ప్రత్యేక గుర్తింపును అందించా రన్నారు . గత ప్రభుత్వంలో శాసనమండలి చైర్మన్‌గా ఉన్న ఆయనను గత ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు శాసనమండలిలో ప్రవేశపెట్టేందుకు తీవ్ర ఇబ్బంది పెట్టారని వారి ఎదురుకొని శాసనమండలిలో బిల్లును ఆపి ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనోభావాలను కాపాడిన వ్యక్తి గా షరీఫ్ గారు ఉంటారు అన్నారు.

# ప్రభుత్వ హాస్పటల్లో కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా అభివృద్ధి చేస్తాం

## - గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

గురువారం గుంటూరు గవర్నమెంట్ ఆసుపత్రిని జిజిహెచ్ సూపర్నెంట్ , అధికారులతో కలిసి గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పర్యటించి అక్కడి సమస్యలపై పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రధానంగా ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సాధిస్తామని పార్కింగ్ సమస్యతో ప్రజలు తీర్వా ఇబ్బందులు పడుతున్నారని పార్కింగ్ పై అధికారులు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వైఖరి మార్చుకోకపోతే వారిపై చర్యలు తీసుకొని కాంట్రాక్టర్ను రద్దు చేస్తామని ఎమ్మెల్యే నసీర్ హెచ్చరించారు . అలాగే ఎంతో కాలంగా శిధిలావస్థకు చేరిన క్యాంటీన్ ను పునర్నిమిస్తానని రోగులకు నాణ్యమైన భోజన సదుపాయాలు అందించేలా చూస్తామన్నారు. గత ప్రభుత్వంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఇష్టానుసారంగా దోచుకున్నారని వారు చేసిన తప్పిదాలకు పరిష్కార మార్గాలను వెతుక్కునే పరిస్థితి నెలకొందని గత ప్రభుత్వ పాలకులు చేసిన అక్రమాలను బయట పెడతామని తెలిపారు. అలాగే 100 పడకల ట్రామా కేర్ ఐ సి యు ఏర్పాటు కొరకు కావాల్సిన ప్రదేశాన్ని సందర్శించి వాటికి సంబంధించి ప్రణాళికను తయారుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గుంటూరు గవర్నమెంట్ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా తయారు చేస్తామని పేదలకు మెరుగైన వైద్యం అందించి కూటమి ప్రభుత్వంలో గుంటూరు గవర్నమెంట్ ఆసుపత్రిని అభివృద్ధి చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్నెంట్ ఎస్ ఎస్ వి రమణ, కార్పొరేటర్లు పోతురాజు సమత, ఎల్లావుల అశోక్, వంగర ఏడుకొండలు, వేములకొండ శీను,పోతురాజు చంద్ర, తదితర అధికారులు పాల్గొన్నారు.

# సేవా తత్పరత ఉన్న నేత మన్నవ

- కేంద్ర మంత్రి పెమ్మసాని. వెల్లడి
- మన్నవ సిద్ధాంతాలు యువత ఆదర్శంగా తీసుకోవాలి
- ఆయన చేపట్టిన కార్పొరేషన్ చైర్మన్ పదవికి వన్నెతెస్తారు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్టీఎస్ ఏపీ చైర్మన్ గా సీనియర్ తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు మన్నవ మోహన కృష్ణ శుక్రవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్నవ



మోహన్ కృష్ణ తనకు అమెరికాలోనూ ఆంధ్రాలోనూ. మంచి మిత్రులు అని చెప్పారు.. గుంటూరు జే.కే.సి కాలేజీలో చదువుకున్న దగ్గరనుంచి అమెరికాలో జీవితం ప్రారంభం వరకు గుంటూరు యువతకు స్ఫూర్తిగా ఉంటున్నామన్నారు. వ్యాపారవేత్తగా రాణించి, నాయకుడిగా మెప్పించి, ఒక ఆధిపతిగా ఎదిగిన తర్వాత మాతృదేశానికి ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో తిరిగి వచ్చిన మన్నవ. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని పెమ్మసాని చెప్పారు. గత పది సంవత్సరాలుగా ఎన్టీఆర్ ట్రస్ట్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ తదితర అంశాల్లో ప్రముఖ సినీ నటులు, హిందూపురం ఎమ్మెల్యే. నందమూరి బాలకృష్ణ కి మద్దతుగా ఉంటూ, అభివృద్ధికి తోడ్పడుతూ మోహన కృష్ణ ముందుకు వెళ్తున్నారనీ చెప్పారు అన్ని రంగాల్లో దూసుకుపోతూ, అందరినీ కలపకపోతూ, వివాద రహితుడిగా కొనసాగుతున్న నాయకుడు మన్నవ మోహన కృష్ణ అని మంత్రి తెలిపారు. అందుకే ఉదయం నుంచి ఎన్నో కార్యక్రమాలతో బిజీగా ఉన్నా, గుంటూరుకి రాగానే ఎయిర్పోర్ట్ నుంచి నేరుగా మోహనకృష్ణ కి అభినందనలు తెలియజేయడానికి వచ్చానని చెప్పారు.

ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, మాదిగ కార్పొరేషన్ ఏపీ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కార్పొరేటర్ ముత్తినేని రాజేష్ తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవకు వారు అభినందనలు తెలిపారు.

